# ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

- దసరా కానుకగా బతుకమ్మ చీర
- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- దహెగాం, పెంచికల్ పేట్ మండలాల్లో చీరెల పంపిణీ

దహెగాం అక్టోబరు 4: ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని, వారికి దసరా కానుకగా బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నదని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. దహెగాం మండలకేంద్రంలో బుధవారం ఆయన బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 10,943 మంది మహిళలకు సర్కారు కానుకలను అందించనున్నట్లు పేర్కొన్నారు. పండుగ కానుకగా భావించి, సీఎం కేసీఆర్‌ను దీవించాలని సూచించారు. మండలకేంద్రానికి చెందిన పడాల సత్యగౌడ్‌కు రైతు బీమా చెక్కును అందజేశారు. ఎంపీపీ కంభగౌని సులోచన, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, ఏపీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చింతలమానేపల్లి: మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

### పెంచికల్ పేట్ మండలంలో..

పెంచికల్ పేట్, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల కోసం పౌష్టికాహార కిట్లు, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనం, ఆరోగ్య మహిళా, డ్వాక్రా, శ్రీనిధి రుణాలు వంటివి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. అగర్ గూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రాజారాంకు టీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, పెంచికల్ పేట్ జడ్పీటీసీ సరిత, సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, దుర్గం రాజన్న, పాలే సుధాకర్, ఎంపీటీసీ దుగుంట రాజన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.



కౌటాల: చీరెలను అందజేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

### చింతలమానేపల్లి మండలంలో..

చింతలమానేపల్లి, అక్టోబర్ 4: మండల కేంద్రంతో పాటు రుద్రాపూర్ గ్రామంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలను స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పంపిణీ చేశారు. మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో స్పోర్ట్స్‌కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ డుబ్బుల నానయ్య, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, అక్టోబర్ 4: మండలంలోని బారెగూడలో మహిళలకు బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు కానుకగా సీఎం కేసీఆర్ ఈ చీరెలను పంపుతున్నారని పేర్కొన్నారు. బారెగూడలో రూ. 60 లక్షలతో పాఠశాల భవనం, గ్రామంలో సీసీ రోడ్లు, తదితర పనులు ఇప్పటికే చేపట్టినట్లు చెప్పారు. చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి నుంచి బారెగూడ వరకు రోడ్డు పనులకు ఇటీవల భూమి పూజ చేయగా, త్వరలో పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. యువకులకు క్రీడా సామగ్రిని అందజేశారు. జడ్పీటీసీ పంద్రం పుష్పలత, సింగిల్ విండో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, మాజీ చైర్మన్ డోకె వెంకన్న, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సిడాం సకారాం, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పొర్శెటి శ్రీదేవి, ఎంపీడీవో మాధవి, మండల కో-ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీవో రమేశ్ రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు రేణుకుంట్ల సంతోష్ కుమార్, కుమ్రం హన్మంతు, కార్యదర్శి విజయ్, ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్, జావీద్ అలీఖాన్, పుల్లూరి సతీశ్, రేణుకుంట్ల పెంటయ్యా, దందెర ఇస్తారి, వడ్డె పల్లి శ్రీనివాస్, తంగెడ్‌పల్లి మహేశ్, భూమయ్యా, తదితరులు పాల్గొన్నారు.

### కౌటాల మండలంలో..

కౌటాల, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం పంపిణీ చేశారు. ఎంపీపీ విశ్వానాథ్, జడ్పీటీసీ అనూష, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, తహసీల్దార్ కిరణ్, ఏపీఎం వెంకటరమణ, తలోడి, కౌటాల సర్పంచులు శంకరమ్మ, మౌనిష్, ఎంపీటీసీలు శిరీష, మనీష్, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వసంత్ రావు, యూత్ మండలాధ్యక్షుడు రవీందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శైలజ, బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సంతోష్, రాంచందర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

# సర్కారు సారె.. బతుకమ్మ చీర

- ఆడబిడ్డలకు దసరా కానుక
- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 4: దసరా పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ సర్కారు సారె కింద బతుకమ్మ చీర అందిస్తున్నదని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30, 31 వార్డులకు చెందిన 300 మంది మహిళలకు బుధవారం మహేశ్వరీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి మహిళకూ బతుకమ్మ చీరను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ సుధాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, గోసిక రమేశ్, దామెర శ్రీనివాస్, షేక్ అఫ్సర్, కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ శంకర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

### యాదవసంఘ భవనానికి శంకుస్థాపన

అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లిలోని 30వ వార్డులో యాదవ సంఘం భవనానికి బుధవారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కౌన్సిలర్ గెల్లి రాజలింగు, యాదవ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ

బెల్లంపల్లి పట్టణానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు బుధవారం షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, తహసీల్దార్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్నలా సీఎం కేసీఆర్

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు

దండేపల్లి, అక్టోబర్4: ఆడబిడ్డలకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. దండేపల్లిలో బుధవారం బతుకమ్మ చీరల పంపిణీ, రూ.47 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రైన్ పనులు, రూ.10లక్షలతో పీహెచ్‌సీ అభివృద్ధి, రూ.9లక్షలతో ఐకేపీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటున్నదని తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రతిపక్ష నాయకులు సహకరించాల్సింది పోయి, అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. మంచిర్యాల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని స్పష్టం చేశారు. కాగా, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య కాసేపు వాగ్వాదం నెలకొంది. సీఐ కృష్ణ, దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట ఎస్‌ఐలు ప్రసాద్, సతీశ్, లక్ష్మణ్ ఇరువర్గాల వారిని సముదాయించి నచ్చజెప్పి కార్యక్రమాలు పూర్తి చేయించారు. ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, పీఏసీఎస్ చైర్మన్లు కాసన గొట్టు లింగన్న, సురేశ్, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ కుమార్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



దండేపల్లి: చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



మంత్రి హరీశ్ రావు సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రవీణ్

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ప్రవీణ్ బాధ్యతలు

బెల్లంపల్లి, అక్టోబర్ 4: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా రేణికుంట్ల ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ పరిశ్రమల భవన్‌లో బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో మంత్రులు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోరుకంటి చందర్, గువ్వల బాలరాజు, నోముల భగత్, గాధరి కిషోర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు రావుల శ్రీధర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆయాచితం శ్రీధర్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్ యాదవ్ ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- దవాఖాన పనుల పరిశీలన

చెన్నూర్, అక్టోబర్ 4: గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. చెన్నూర్ పట్టణంలో రూ. 10 కోట్లతో కొత్తగా నిర్మించిన 50 పడకల దవాఖాన భవనాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ విన్నపం మేరకు సీఎం కేసీఆర్ కొత్త భవన నిర్మాణానికి రూ. 10కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ భవన నిర్మాణం పూర్తి కావడంతో ఆయన పరిశీలించారు. భవనంలో రోగుల కోసం ఏర్పాటు చేసిన వార్డులు, రోగులను పరీక్షించేందుకు డాక్టర్ల కోసం ఏర్పాటు చేసిన గదులు, ల్యాబ్ గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దవాఖానకు జనరేటర్, ప్రహరీ నిర్మాణం కోసం తన నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పట్టణంలో శాశ్వత హెలీప్యాడ్ నిర్మాణం కోసం మినీ స్టేడియం వద్ద స్థల పరిశీలన చేశారు. బస్ డిపో నిర్మాణం పనులను పరిశీలించారు. త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు, దవాఖాన సూపరింటెడెంట్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెన్నూర్‌లో దవాఖాన భవనాన్ని పరిశీలిస్తున్న విప్ బాల్క సుమన్